దర్యాప్తునకు సహకరించండి




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మట్టితో చేసిన ప్రతిమలను పూజిద్దాం!




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 239 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 26 ఆగస్టు 2025

# మోదీ డిగ్రీ వివరాలు వెల్లడించనక్కర్లేదు

- సీఐసీ ఉత్తర్వుపై ఢిల్లీ హైకోర్టు తీర్పు




# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

- యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం




## బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

**రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం**

**పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు**



**కరీంనగర్, 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. మిగతా2లో...

## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# అభివృద్ధి చేద్దాం

**తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు**

**తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా**

**మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే**

**ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు**

**నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం**

**నిరసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం**

**యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ**



**హైదరాబాద్,25 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవల ల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసి నప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మిం చిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండ రామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమ వారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మిగతా2లో...

## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్

# అరెస్ట్ ఆరోపణలు

**విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా**

**ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు**

**దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప రాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమంత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి మిగతా2లో...



## అనుమతి లేని కేబుళ్లను

# తొలగించవచ్చు

**మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు**

**హైదరాబాద్, 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు- చేసుకున్నట్లు- పోలీసులు ప్రాథమికంగా మిగతా2లో...

## రాముడిని ఎగతాళి చేసిన

# చరిత్ర కాంగ్రెస్‌ది

**కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**



**కరీంనగర్,ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ - రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాల పాటు- రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది' అని వ్యాఖ్యానించలేదా? హిందువులను 'హింసాత్మకులు' అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు. రామ్ మందిర ప్రాణ ప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు.ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, మిగతా2లో...

## యూరియా సరఫరాలో

# కేంద్రం విఫలం

**కేంద్ర అసమర్ధత కారణంగానే ఇబ్బందులు**

**రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్ధత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర ప్రభుత్వ అసమర్ధతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా మిగతా2లో...



## మోసం చేయండలో

# ఇద్దరూ ఇద్దదే...



**ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్**

**హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం**

**తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్, 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత మిగతా2లో...

# మోదీ డిగ్రీ వివరాలు వెల్లడించనక్కర్లేదు

**● సీఐసీ ఉత్తర్వుపై ఢిల్లీ హైకోర్టు తీర్పు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీకి సంబంధించిన వివరాలు బయటపెట్టాలని ఆదేశిస్తూ కేంద్ర సమాచార కమిషనర్ (సీఐసీ) గతంలో ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు సోమవారం పక్కనపెట్టింది. ప్రధాని మోదీ గ్రాడ్యుయేషన్ డిగ్రీ వివరాలను ఢిల్లీ యూనివర్సిటీ వెల్లడించాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. తాను డిగ్రీ పాసైనట్లు ప్రధాని మోదీ ప్రకటించిన దరిమిలా 1978లో డిగ్రీ పాసైన విద్యార్థులందరి రికార్డులను తనిఖీ చేయడానికి అనుమతినిస్తూ 2016లో సీఐసీ ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఢిల్లీ యూనివర్సిటీ సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేయగా 2017 జనవరిలో కేసు విచారణ మొదటిరోజునే ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. తెలుసుకోవాలనే హక్కు కన్నా గోప్యతా హక్కు బలమైనదని ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు.

# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

**● యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ సమే రైనాతో పాటు– ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు గటట్ఇ హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ– మనోభావాలను దెబ్బతీయడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు– ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగులు ఎదుర్కొంటు–న్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమే రైనాతో పాటు– విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సోనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీ–షన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

# అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ధారించారు. ఈ క్రమంలోజీహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవాది కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మోసం చేయండలో ఇద్దరూ ఇద్దదే...

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు–బడులు, పరిశ్రమలు, విభజన హామీలు – అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు–కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎఈర లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు– ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు– బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవర–కై–నా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

# రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

(మొదటి పేజీ తరువాయి)

విశ్వాసం. రాముడు రాజకీయాల కోసం కాదు... ఈ దేశపు గుండె చప్పుడు అని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి సందర్భాల్లో కాంగ్రెస్ వైఖరి ప్రజలు మర్చిపోలేరని, రాముని పట్ల ఉన్న ఆప్యాయతను బీజేపీ ఎప్పటికీ రాజకీయం చేయదని బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్దాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయ పడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందిస్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ– లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ– అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకం డి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు.. వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్ర చారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నా యని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజా నికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మాని యా యూ నివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో (ఐ÷ఎష၊ ఆసస၊ష)లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు– చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయ మూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు– తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ– ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు– ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

# దర్యాప్తునకు సహకరించండి

**● ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు– ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.





# మట్టితో చేసిన ప్రతిమలను పూజిద్దాం!

## పర్యావరణంకు ప్రేమికులవుదాం.!

● డాక్టర్ రతన్ సింగ్ ఠాకుర్

**హన్మకొండ ఆగస్టు 25(పిసిడబ్ల్యు న్యూస్)** ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "మట్టి ప్రతిమలను పూజిద్దాం. పర్యావరణహిత ప్రేమికులనవుదాం" అనే పర్యావరణ పరిరక్షణ ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వినాయకుడు అంటేనే ప్రకృతి కావున మట్టి వినాయకుల మరియు రసాయన రహిత రంగులను వాడి తద్వారా జల కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏవీవి కళాశాల ఎన్ఎస్-ఎస్ గత 20 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ




తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ప్రజలలో మార్పు వస్తుందని మట్టి వినాయకుల తయారీ చాలా పెరుగుతుందని ఇది ప్రస్తుతం 25% ఉన్నదని రానున్న రోజుల్లో 40% కావాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారుచేసి ర్యాలీ నిర్వహించడం జరిగినది దీని యొక్క ముఖ్య ఉద్దేశం" పిఓపి వద్దు మట్టి వినాయకులే ముద్దు "నినాదంతో పిఓపి మరియు భూమిలో కాలువని వ్యర్థాన్ని రసాయన రంగులను




చెరువులు సరస్సులలో కలువకుండా చూద్దాం మరియు మట్టి వినాయకుల వల్ల కలుగు లాభాలను ప్రజలకు తెలియజేస్తూ గణేష్ పూజలో వాడే ఇరవై ఒక్క రకాల పత్రిలు వాటి ఔషధ గుణములతో సర్వ రోగాలు పోతాయని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం అనంతరం శ్రీనివాసరావు తయారుచేసిన ఔషధ మొక్కల విలువలకు సంబంధించిన గోడిపత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రిటైర్ అధ్యాపకుడు సర్వేశంగారు, సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రబ్బాని, దేవిశ్రీప్రసాద్, సాకేత్, చిరంజీవి, దస్తగిరి, క్రాంతి ,భరత్ ,శివశంకర్ నమ్రత , చందన ,ప్రవళిక, మన్విత, సుహన,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల ఆవిష్కరణ






**హన్మకొండ ఆగస్టు 25(పిసిడబ్ల్యు న్యూస్):** సుజాతా విద్యానికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పింగళి ప్రశాంత్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజీపేట అతిథులు గా 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మరియు వి. చేరాలు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హాజరైనారు ముఖ్య అతిథులు ప్రశాంత్ రెడ్డి ఏసిపి మాట్లాడుతూ మనం జరుపుకునే పండుగ లు అతి పెద్ద పండుగ వినాయక చవితి పండుగని ఈ సందర్భంగా గణేష్ విగ్రహాలను నవరాత్రులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుందని అయితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కెమికల్స్ వాడిన రంగులు రసాయనాలతో కూడిన విగ్రహములను పూజించి చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితం అయిపోయి చెరువులో ఉండే ప్రాణులకు హాని జరగడమే కాకుండా మనకు మరియు పశువుల కు పక్షులకు క్రిమి కీటకాదు లకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని మట్టి గణపతి విగ్రహాలను పూజించి చెరువులో నిమజ్జనం చేయాలని తద్వారా మన మదర్ ఎర్త్ ను కాపాడుకోవాలని మన పూర్వీకులు పరిశుభ్రమైన వాతావరణము భూమిని మనకు అందించినారని మనం కూడా మన ముందు తరాలకు మంచి వాతావరణంతో కూడిన భూమిని అందించాలని అందుకు పర్యావరణహితంతో కూడిన మట్టి విగ్రహాలను



పూజించాలని మీరు మీ చుట్టుపక్కల వారికి బంధు మిత్రులకు స్నేహితులకు తెలుపాలని గత 23 సంవత్సరముల నుండి సుజాత విద్యానికేతన్ పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము 1500 మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి ఉచితంగా తల్లి దండ్రులకు గ్రామంలో మరియు చుట్టుపక్కల గ్రామంలో పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని ఇప్పటి వరకు సుమారు 30 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం వారు చేస్తున్న ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాంకరణని అభినందిస్తున్నామని తెలిపినారు అంతేకాకుండా మనందరం కూడా నీరు గాలి భూమిని కలుషితం చేసేటువంటి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించు కోవాలని విద్యార్థులకు సూచించారు వారం రోజుల నుండి పాఠశాల విద్యార్థులు కష్టపడి ఈ మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని భవిష్యత్తులో కూడా గణేశుని ఆశీస్సులతో విద్యావంతులై ఉన్నత స్థాయికి ఎదగాలని సంస్కారవంతమైన జీవితం గడపాలని సందేశం ఇచ్చినారు అనంతరం 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 1500 మట్టి విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషమై న విషయమని ఈ పాఠశాల చేస్తున్నటువంటి పర్యావరణహిత కార్యక్రమాలను అనేక విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం కూడా అనుకరించి ఈ




మట్టి విగ్రహాలను వినాయక చవితి పండుగ సందర్భంగా అందించడం జరుగుతుంద ని అందుకు మార్గ దర్శకత్వం వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ కృషిని అభినందిస్తున్న అభినందిస్తూ ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు ధన్య వాదములు తెలిపినారు హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు పాఠశాల యాజమాన్యం చేస్తున్న ఈ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ స్ఫూర్తిదాయక మైనటువంటి విషయమని మనందరం కూడా భవిష్యత్తులో వినాయక చవితి పండుగను మట్టి వినాయక విగ్రహాలతోనే జరుపుకోవాలని కోరినారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ గత 30 సంవత్సరముల నుండి పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో అత్యంత ముఖ్య మైనటువంటి కార్యక్రమము ఈ మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం అని గత 23 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 1700 విగ్రహాలను తయారు చేయించి పంపిణీ చేస్తున్నామని ఈ పర్యా వరణ పరిరక్షణ కార్య క్రమాలకు గాను జాతీయ స్థాయిలో ఆరు పర్యావరణ మిత్ర అవార్డులు సాధించామని ఇకముందు కూడా తల్లిదండ్రుల సహకారం తోటి విద్యార్థులకు విద్యతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపినారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మార్క్సిస్టు మేధావి.. సురవరం సుధాకర్ రెడ్డి

# మరణం దేశంలో విప్లవ శిఖరం



మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి వారి చిత్ర పటానికి ఏర్పాటు చేసి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. భూస్వామ్య కుటుం బంలో జన్మించి ఏఐఎస్ఎఫ్ లో చేరి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సమర శీల ఉద్యమాల చరిత్ర

**హన్మకొండ ఆగస్టు 25 (పిసిడబ్ల్యు న్యూస్):** కమ్యూనిస్టు క్రమశిక్షణ మారు పేరుగా మరణం వరకు దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమా లను నిర్మించిన మహా గొప్ప వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి సిపిఐ కాజీపేట మండ ల సమితి ఆధ్వర్యంలో మాలోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కాజీపేట మండలం మడికొండ చౌరస్తా వద్ద సిపిఐ జాతీయ విద్యార్థి సంఘం జాతీయ నేతగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముందుండి విద్యుత్ ఉద్యమంలో పేదల ఇండ్ల స్థలాలు కావాలని భూ సంస్కరణ అమలు చేయాలని అంచలంచలుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన సురవరం సుధాకర్ రెడ్డి. కమ్యూనిస్టులు మత విశ్వాసానికి వ్యతిరేకంగా ఏ రోజు కార్యక్రమం చేయకూడదు. కానీ ఉన్మాదాన్ని వ్యతిరేకంగా నిరంతరం తన వాగ్దాటితో విమర్శ ఎక్కుపెట్టేవారు.. భారత రాజకీయాలలో తన వంతు పాత్ర పోషించి నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ఆవేదన పడేవారు సమాజ మార్పు కోసం నిరంతరం పరితపించేవాడు సమాజం లో అంతరాలు లేకుండా సమానంగా జీవించాలనీ రాజకీయాలలో అనేక అవకాశాలు వచ్చిన చివరి వరకు కమ్యూనిస్టుగా త్యాగాలతో నిండుతనంతో మచ్చలేని రాజలేని దేశంలో మార్క్సిస్టు మేధావిగా ప్రజలను నిరంతరం చైతన్యం చేస్తూ ఎంపీగా రెండు సార్లు గెలిచి పార్లమెంట్లో అనేక అంశాల పైన చర్చ చేసి ప్రజలకు కావలసిన కనీస అవసరాలు అయినా విద్య వైద్యం, కూడు, నీడ భారత రాజ్యాంగం రక్షణ కోసం ప్రజాస్వామ్యాన్ని కాపాడ కృషి చేయాలని కులాలకు మతాల కతీతంగా జీవించాలని కృషి చేసిన మహానీయులు సురవరం సుధాకర్ రెడ్డి వారి మరణం దేశంలో ప్రజలకు మరియు వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అంతరాలేని సమాజం కోసం దశాబ్దాల చరిత్ర కలిగిన సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరు రాజమౌళి మునగాల బిక్షపతి రాస మల్ల దీన భూక్యా స్వరూప కుడి స్వామి బొట్టు బిక్షపతి మంద సుమన్ స్వామి మునగాల ఐలయ్య రాస మల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెయిల్ కండిషన్లు ఉల్లంఘించిన సైబర్ నేరస్తుడు అరెస్ట్



**హన్మకొండ ఆగస్టు 25(పిసిడబ్ల్యు న్యూస్):** మార్చి -2025లో తిరుమల హ్యాచరీస్ లో పని చేసే మేకల శ్రీనివాస్ కు ఒక నకిలీనెంబర్ నుండి మెసేజ్ వచ్చి, తన స్నేహి తుడు కొత్త నెంబర్ నుండి పంపాడని నమ్మించి, "ఓం సాయి ట్రేడర్స్" అకౌంట్‌కు రూ.1,68,00,000/- రూపాయలు పంపించేశారు తర్వాత అది సైబర్ మోసం అని గుర్తించి, శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో Cr.No.21/2025 కేసు నమోదు చేశారు.విచారణ లో సంజీత్ కుమార్ సింగ్, పింటూ సింగ్ (ఉ.ప్ర.) నేరానికి సంబంధించి అరెస్ట్ చేయ బడి, జైలు పంపించ బడ్డాడు అనంతరం కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చి, ప్రతి ఆదివారం వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయాలని ఆదేశించింది.అయితే, నిందితుడు 03-08-2025న హాజరు కాలేదు. దాంతో ఏ సి పి సైబర్ క్రైమ్ గిరి కుమార్ కల్కోట కోర్టులో మెమో వేశారు. కోర్టు 19-08-2025 న నిందితుడిని మళ్లీ అరెస్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 24-08-2025 న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి, పరకాల సబ్ జైలుకు తరలించారు.బెయిల్ షరతులు ఉల్లంఘిస్తే కోర్టు ద్వారా బెయిల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరించారుఈ సందర్భంలో టీ జి సి ఎస్ బి డైరెక్టర్ శిఖా గోయల్, ఐ పి ఎస్ ఏసీపీ గిరి కుమార్ ని అభినందించారు.

## ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో ఉంచొద్దు: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ ఆగస్టు 25 (పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉండకుండా, వాటిని త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారుల ను ఆదేశించారు సోమ వారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమా న్ని జిల్లా కలెక్టర్ నిర్వహిం చారు ఈ సందర్భంగా రెవెన్యూ, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, తదితర సమస్యలు పరిష్కరించా లని కోరుతూ ప్రజలు జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందించారు. తమ సమస్యలను పరిష్కరించా లని కోరుతూ ప్రజలు తమ అభిప్రాయాలను, సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధి కారులను అర్జీలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు చెప్పిన అభిప్రాయాలను కలెక్టర్ వింటూ వినతి పత్రాల్లోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించా లని కోరుతూ 177 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై వి గణేష్, డిఆర్డిఓ మేన శీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## యోగా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

**- నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. హరి**

**హనుమకొండ ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** యోగా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని నిట్ ప్రొఫెసర్ హరి అన్నారు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగాసన పోటీలు అసోసియేషన్ కార్యదర్శి పి. రాము ఆధ్వర్యంలో ఏషియన్ మాల్ పక్కన గల సాయిబాబా టెంపుల్ లో నిర్వహించారు .ఈ యోగాసన పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 300 మంది యోగ క్రీడాకారులు పాల్గొని తమ యోగా క్రీడలను ప్రదర్శించారు ఉత్తమ ప్రదర్శనను చూపించిన క్రీడాకారులకు గోల్డ్ సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హరి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించి జిల్లా పేరు మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ జీవన్ రాహుల్ కార్తీక్ ప్రఫుల్ల కుమార్ శోభ సరళ శారద లత మహిపాల్ రాజేందర్ వివిధ పాఠశాలకు సంబంధించిన వ్యాయామ ఉపాధ్యాయు లు యోగా ట్రైనర్స్ పాల్గొన్నారు.


## ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో ఫాతిమా విద్యార్థుల జయభేరి

**హన్మకొండ ఆగస్ట్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివారం హైదరాబాదు లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం యూసఫ్ గూడా లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో హనుమకొండ జిల్లా కాజీపేట లోని ఫాతిమా గర్ల్స్ హై స్కూల్ కిజామి స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థినిలు17 బంగారు పతకాలు వెండి పతకాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థినులను ఫాతిమా గర్ల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ సిస్టర్ అరుణ ఉపాధ్యాయ బృందం కిజామీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ జి ధనరాజ్ ఇన్స్ట్రక్టర్ విజయ్ అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి, గేదె మృతి









**మల్లంపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 25(పీసిడబ్ల్యు న్యూస్):** మల్లంపల్లి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన ధారావత్ బిక్షపతి (వయస్సు 40) సంవత్సరాలు గేదెను తోలుకుంటూ ఇంటికి వస్తుండగా రాత్రి 7:30 గంటలకి ములుగు నుండి మల్లంపల్లి కి వస్తున్న టాటా ఏసీ వెహికిల్ నెంబర్ (TS21T 6476) గల వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మరియు గేదె కూడా మృతి చెందింది టాటా ఏసీ డ్రైవర్ ములుగు పోలీస్ స్టేషన్ లో లొంగిపోవడం జరిగింది మృతి చెందిన వ్యక్తిని ములుగు ఎంజీఎం హాస్పిటల్ పోస్టుమార్టం కోసం పంపడం జరిగింది ఈ కేసును ములుగు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# ఆశ వర్కర్లకు ప్రతి నెల పారితోషికాలు ఇవ్వాలని ప్రభుత్వానికి బాధ్యత లేదా ?

**● జీతాలు ఇవ్వకుంటే ఎట్ల బతకాలి ?**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆశ వర్కర్లకు నెల నెల కనీస వేతనం అమలు చేయాలని అధికారుల వేధింపులు ఆపాలని ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం AOగకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి,సాయిలు మాట్లాడుతూ జిల్లాలో ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. పారితోషికం ఉన్నవి,లేనివి అనే సంబంధం లేకుండా ప్రభుత్వం చెప్తున్న ప్రతి ఒక్క పనిని ఆశా వర్కర్లు అమలు చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మొత్తం ఆశాలు పనిలోనే ఉంటున్నారు. ఇంత పని చేస్తున్నా నేటికి కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర ఎలాంటి సౌకర్యాలు ఆశా వర్కర్లకు ప్రభుత్వం కల్పించలేదు. కేవలం రూ.9,900/- లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు చెల్లిస్తున్నది. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం పారితోషికాలు పెంచి నాలుగు సంవత్సరాలు అవుతుంది.ఈ కాలంలో అనేక రెట్లు పని భారం పెరిగింది. నిత్యావసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగాయి. వీటితో పోల్చినప్పుడు వస్తున్న పారితోషికాలు కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదు. ఫిక్స్డ్ వేతనం రూ.18,000/- లు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని అనేక సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు అడుగుతున్నారు. ఈ అంశాల పైన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించడం లేదు. ఇవి పరిష్కారం కాకపోగా వచ్చే పారితోషికాలు కూడా సకాలంలో రాకపోతే ఎలా బతకాలని జిల్లా వ్యాప్తంగా ఆశ వర్కర్లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బకాయి పారితోషికాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు లేనియెడల పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు స్థానిక సమస్యలను అధికారుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు ఎం,యాదగిరి,విద్యాసాగర్ ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, శశికళ యశోద నాయకులు రజిత మంగా సుజాత వీరమని మంజుల శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు పలు పార్టీ నేతల పరామర్శ...






**కరీంనగర్,ఆగస్టు25(పీసీడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పరామర్శించారు. ఆరు రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగా సోమవారంకరీంనగర్ లోని వాల్మీకి నగర్ లో గల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలోసీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, ఆ పార్టీ కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమళ్ళ సమ్మయ్య, బోయిని తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు,బూడిద సదాశివ ఉన్నారు.అలాగే డిసిసి మాజీ అధ్యక్షుడు, కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత జువ్వాడి నర్సింగరావు, కిమ్స్ రవీందర్ రావు,పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ ముదిరాజ్ జొన్నల రమేష్ మాదాసు శ్రీనివాస్ కూడలి దామోదర్, గజ్జెల స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రబెల్లి రవీందర్, టిడిపి ఆర్టిఐ విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దాసరి రామకృష్ణారెడ్డి తదితరులు పరామర్శించారు.అలాగే జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని కోటి, పార్టీ నాయకులు దొంత రమేష్ జిల్లెల్ల తిరుపతి గౌడ్ మిడిదొడ్డి రాజు తదితరులు పరామర్శించారు.అంతకు ముందు పెద్దపల్లి శాసనసభ్యులు సిహెచ్ విజయ రమణారావు కూడా పరామర్శించారు.

# బిజెపి, కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై పీసీసీ చీఫ్‌వి మతిలేని వ్యాఖ్యలు...

**● ఓట్ చోరీతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందా..? ● పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి... ● బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...**







**మానకొండూర్,ఆగస్టు25(పీసీడబ్ల్యూ న్యూస్):**భారతీయ జనతా పార్టీపై, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మతి లేకుండా మాట్లాడుతున్నారని, ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసిస్తూ బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ కు మతిభ్రమించినట్లు ఉందన్నారు. అందుకే బిజెపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ కుమార్ గౌడ్ అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఓట్ చోరీతో 8 పార్లమెంటు సీట్లు తెలంగాణలో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో గెలిచి అధికారంలోకి వచ్చిందా అనే విషయంపై మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహేష్ కుమార్ గౌడ్ వి దిమాక్ లేని మాటలని, ఓట్ చోరీ జరిగితే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే 8 పార్లమెంట్ సీట్లు బిజెపి ఎందుకు వస్తాయని ఘాటుగా విమర్శించారు. ప్రజల కోసం, హిందుత్వం కోసం, దేశం కోసం, దేవుళ్ళ కోసం బిజెపి ఆలోచన చేస్తుంది, కొట్లాడుతుంది. వీటి కోసం బీజేపీ పనిచేస్తే మహేష్ గౌడ్ దురంకారంతో మాట్లాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. దేవుడు పేరు చెప్పి బిజెపి ఓట్లను బిచ్చమడుకుంటుందని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. దేశ ప్రజలు బిజెపిని అక్కున చేర్చుకున్నారని తెలిపారు. ముఖ్యంగా దేశం ఎవరి పాలనలో భద్రంగా ఉంటుందదనే విషయం ప్రజలకు స్పష్టంగా అర్థమైందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో బిజెపి (ఎన్డీఏ) సర్కార్అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 55 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ గురించి ప్రజలకు అర్థమైంది కాబట్టి కాంగ్రెస్ ను ప్రజలు ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారని, దీంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అయిందన్నారు. ఆరూ గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 20 నెలలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని, గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు చేసిన మోసం , గారడి అర్థమైందని, నేడు అ కాంగ్రెస్ పై తిరగబడే స్థితి వచ్చిందన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. యాత్రలో కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలకు చేసిన మేలు ఏది లేక , బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గెలుపు పై మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు. కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు ముఖచిత్రాన్ని బండి సంజయ్ కుమార్ మారుస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులు బండి సంజయ్ కుమార్ కి ఉండడంతోనే రెండవసారి భారీ మెజారిటీతో ఆయన గెలుపొందారని తెలిపారు. అలాంటి గెలుపును, కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తీర్పును అపహాస్యం చేసే విధంగా మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. మహేష్ కుమార్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బిజెపి జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్.బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్ కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్ బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్ అన్నాడి రమణారెడ్డి రామిడి మహేందర్ రెడ్డి సుద్దాల సతీష్ బుడిగే మహేష్ గౌడ్ కామెర వినయ్ కామర పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ,ఆగస్టు25(పీసీడబ్ల్యూ న్యూస్):** మిర్యాలగూడలో గవర్నమెంట్ కాలేజీలో అండర్ 14 ,17బాలికలకు వాలీబాల్ కబడ్డీ కోకో పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపించి మిర్యాలగూడ మండలాన్ని రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని అన్నారుప్రతి పాఠశాలలో తప్పని సరిగా క్రీడలు నిర్వహించాలని విద్యార్థులను ప్రోత్సహించాలని పీటీలను కోరారుమండల విద్యాధికారి లావూరి బాలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కరీంనగర్ బిజెపి శ్రేణులు...

**● మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం...**



**కరీంనగర్,ఆగస్టు25(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి పార్టీపై, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి కరీంనగర్ అసెంబ్లీ నేతలు భగ్గుమన్నారు. మహేష్ గౌడ్ వ్యాఖ్యలను నిరసిస్తూ, ఖండిస్తూ సోమవారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు మాట్లాడుతూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మతి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఓట్ చోరీతో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో తెలంగాణలో గెలిచిందా అని ప్రశ్నించారు, ఓట్ చోరీ జరిగితే 17 స్థానాలకు గాను తెలంగాణలోబీజేపీ 8 పార్లమెంట్ సీట్లు ఎందుకు వస్తాయన్నారు. ప్రజల కోసం, హిందుత్వం కోసం, దేశం కోసం, దేవుళ్ళ కోసం బిజెపి బరాబర్ ఆలోచన చేస్తుంది , కొట్లాడుతుందన్నారు. అలాంటి బిజెపిపై మహేష్ గౌడ్ అర్థరహిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బిజెపి పనితీరు, ఆలోచన విధానం దేశ ప్రజలకు అర్థమైంది కాబట్టి వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 55 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ విధానం ప్రజలకు అర్థమైంది కాబట్టి ఆ పార్టీని ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారని, దేశంలో ఆ పార్టీ అడ్రస్సును దేశవ్యాప్తంగా గల్లంతు చేశారన్నారు. ముఖ్యంగా ఆరూ గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ మోసం ప్రజలకు అర్థమైందని, ప్రజలు కాంగ్రెస్ పై తిరగబడే స్థితులు నేడు రాష్ట్రంలో వచ్చాయన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ నాటకాలు మొదలుపెట్టిందని మండిపడ్డారు. యాత్రలో కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలకు చేసిన మేలు ఏది లేక, బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ముఖ్యంగా కరీంనగర్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గెలుపు పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు. కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు ముఖచిత్రాన్ని బండి సంజయ్ కుమార్ మారుస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులుబండి సంజయ్ కుమార్ మెండుగా ఉండడంతోనే రెండవసారి భారీ మెజారిటీతో గెలుపొందారని తెలిపారు. అలాంటి గెలుపును , కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తీర్పును అపహాస్యం చేసే విధంగా మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో అసెంబ్లీ కన్వీనర్ దూబాలా శ్రీనివాస్, సునీల్ రావు,గుగ్గిళ్లపు రమేష్, కార్పొరేటర్ ప్రవీణ్, రాపర్తి ప్రసాద్,వాసుదేవ రెడ్డి,వాసాల రమేష్ తణుకు సాయికృష్ణ నాంపల్లి శ్రీనివాస్, అవుదుర్తి శ్రీనివాస్,ఉప్పరిపల్లి శ్రీనివాస్, అక్షయ్, గాయత్రి,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారణకై నేడు నుండి తెలంగాణ విద్యార్థి పోరు బాట...




**● సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించిన జీపు యాత్ర**

**గోదావరిఖని,ఆగస్టు25(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గోదావరిఖని పిడిఎస్యు డివిజన్ నాయకులు శ్రీవాణి, అనూజ ,కమలేష్ ,రాము ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులును ఘనంగా సన్మానించి కార్పొరేటర్ మెట్టు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు ప్రభుత్వ బాలుర పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు గారిని శాలువాతో సన్మానించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయులు గా కృష్ణారావు గారు నియామకమైన సందర్భంగా ఈ రోజు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రాధానోపాధ్యాయులు కృష్ణారావుని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యున్నత విద్యను అందించడానికి కృషి చేయాలని కార్పొరేటర్ నూతన ప్రధానోపాధ్యాయులుని కోరడం జరిగింది.


## కాటా సుధారాణి శ్రీనివాస్ గౌడ్ తలపెట్టిన పాదయాత్రలో పాల్గొన్న ఆదిత్యరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలో ఘనంగా పాదయాత్ర నిర్వహించబడింది. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధాశ్రీనివాస్ గౌడ్ వారి స్వగృహం నుండి రుద్రారం గణేష్ గడ్డ ఆలయం వరకు జరిగిన ఈ పాదయాత్రలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి హాజరై పాదయాత్రకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,శ్రీమతి సుధాశ్రీనివాస్ గౌడ్ ఎల్లప్పుడూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ,మహిళా కాంగ్రెస్‌ను బలపర్చడంలో ముందుంటారని గుర్తుచేశారు.పార్టీ బలోపేతానికి పాదయాత్రలు, ప్రజా కార్యక్రమాలు ఎంత ముఖ్యమో తెలియజేసిన ఆదిత్యరెడ్డి, ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని మరింత పెంచుతాయని అన్నారు.ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, యువత ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

● ఫిర్యాదు దారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ ● ఫిర్యాది సమస్యలను విని, వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయవలసిందిగా యస్.హెచ్.ఓ లకు సూచనలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగ వివిధ మండలాల నుండి సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.ఈ సందర్భంగా ఎస్పీ ఫిర్యాదు దారుల సమస్యలను ఓపికగా విని, వారి సమస్య స్థితిని, సమస్య జాప్యానికి గల కారణాలను సంబంధిత ఎస్.హెచ్.ఓ కు ఫోన్ ద్వారా మాట్లాడి.. వివరాలను అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది.జిల్లా ప్రజలు తమ సమస్యకు స్థానికంగా పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్చంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.

## మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

● ప్రకృతి హితమే పండగల పరమార్థం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అందోల్‌లో మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడుదాం

● బిఆర్ఎస్ పార్టీ మునిపల్లి హరితహారం మిత్ర బృందంసభ్యులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ తలపెట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేనలో భాగంగా,గ్రీన్ ఇండియా చాలెంజ్లో విత్తన గణపతి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు విత్తన గణపతి విగ్రహాన్ని అందించి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన హరితహారం మిత్రబృందం సభ్యులు,తదనంతరం జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ ఐ పి ఎస్ ను కలిసి విత్తన గణపతి ప్రతిమను అందించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ కి, ఇతర జిల్లా ఉన్నత అధికారులకు, హోప్ హాస్పిటల్ ప్రముఖ డాక్టర్, కృష్ణమూర్తి తలారికి,మునిపల్లి మండల ఎమ్ పి డి ఓ హరినందన్ కి విత్తన గణపతి ని అందజేశారు. ఈ కార్యక్రమంలోమునిపల్లి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డి,పేరం శివ కుమార్,సురేష్, మహమ్మద్ అఫ్సర్, లింగంపల్లి సంపత్ కుమార్, లింగంపల్లి జమీల్, మహమ్మద్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేపై అండర్‌పాస్‌ల, ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం, స్థల పరిశీలన చేసిన దామోదర రాజనర్సింహ







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నుండి సంగారెడ్డి మీదుగా నాందేడ్ నేషనల్ హైవేపై అండర్‌పాస్‌ల, ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలని పలుమార్లు నేషనల్ హైవే అథారిటీకి విజ్ఞప్తి చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ.ఈ నేపథ్యంలో అండర్‌పాసుల, ఫ్లైఓవర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎన్‌హెచ్ఏఐ..అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు ఎక్కడెక్కడ నిర్మించాలో నిర్ణయించడానికి పరిశీలన కోసం ఎన్‌హెచ్ఏఐ మేనేజర్ (టెక్నికల్) బోడ దేవిలాల్, ఎన్‌హెచ్ఏఐ మేనేజర్ (ఓ ఐ, ఎం) మహేశ్, సైట్ ఇంజనీర్ కిరణ్, ఇతర ఉన్నతాధికారులు సోమవారం అందోల్‌కు వచ్చారు.ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను స్వయంగా చూపించి, ఆయా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్ల నిర్మాణ ఆవశ్యకతను అధికారులకు మంత్రి వివరించారు.అందోల్ నియోజకవర్గంలోని శివ్వంపేట, తాడ్‌దాన్‌పల్లి, అల్మాయ్‌పేట్ చౌరస్తా, బొడ్మట్‌పల్లి వద్ద యాక్సిడెంట్ స్పాట్లను అధికారులకు చూపించిన మంత్రి..ఎన్‌హెచ్ అధికారులను కూర్చోబెట్టుకుని, తానే స్వయంగా కారు నడుపుతూ అధికారులకు సూచనలు చేసిన మంత్రి.జోగిపేట్, డాకూర్ గ్రామాల వైపు నుంచి వచ్చే వాహనాలు నేషనల్ హైవే ఎక్కాలన్నా, నేషనల్ హైవే నుంచి ఈ గ్రామాల వైపు వెళ్లడానికి ప్రస్తుతం సర్వీస్ రోడ్డుపైనే సుమారు 6 కిలో మీటర్ల వరకూ ప్రయాణించాల్సి వస్తోంది. మధ్యలో యూటర్న్‌లు కూడా లేవు. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎన్‌హెచ్ అధికారులకు మంత్రి వివరించారు. అక్కడున్న పరిస్థితులను అధికారులకు చూపించి, డాకూరు, జోగిపేట్ నుంచి వచ్చి, పోయే వాహనాలకు నేషనల్ హైవే మీదకు ఎక్కడానికి, దిగడానికి 500 మీటర్ల దూరంలోనే యాక్సెస్ ఇవ్వాలని మంత్రి సూచించారు. దీనికి ఎన్‌హెచ్ అధికారులు సానుకూలంగా స్పందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ ఖతం: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

● సిర్గాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో, రైతుల ధర్నా.






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు,నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఉన్నారు.కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో రోడ్లమీద తిరిగే పరిస్థితి లేదు అలవి గాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ పాలన చేతకాక గాలికి వదిలేసింది.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారు.బోకస్ మాటలతో, బోకస్ పాలనతో తెలంగాణ వెనుకబడుతుంది ఇలాంటి పాలన కోసగితే తెలంగాణకు ప్రమాదం.కెసిఆర్ పాలనలో 73వేల కోట్లు రైతు బంధు డబ్బులను రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది.కెసిఆర్ పాలనలో నాట్లు పడకమునిపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవి. రేవంత్ సర్కార్ కు మాత్రం ఎన్నికలు వస్తేనే రైతులు గుర్తుకు వస్తారు.రైతులకు ఇచ్చే యూరియా అందించడంలో కాంగ్రెస్ విఫలమయింది. బ్లాక్ లో యూరియా అమ్ముతున్న పరిస్థితి దాపరించింది.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నిలబెట్టుకుని పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది.మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కేసీఆర్ వస్తేనే తమ బతుకులు బాగుంటాయని అన్ని వర్గాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.మళ్ళీ రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన జోస్యం చెప్పారు.

## రుద్రారం శ్రీ గణేష్ దేవాలయానికి పాదయాత్ర చేసిన కాట సుధా శ్రీనివాస్ దంపతులు







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి, పటాన్ చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ గౌడ్ వారి నివాసం నుండి రుద్రారం లోని శ్రీ గణేష్ దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ రుద్రారం గ్రామంలోని రామాలయం వద్ద పాదయాత్రలో చేరి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రుద్రారం శ్రీ గణేష్ దేవాలయం వరకు పాదయాత్రగా వెళ్ళారు. ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## రైతుల కోసం నిరసన ర్యాలీ నిర్వహించిన బీజేపీ జిన్నారం మండల నాయకులు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి**

**భూములు కోల్పోయిన రైతులకు అండగా బీజేపీ**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చేరు నియోజకవర్గం జిన్నారం మండలంలో మండల అధ్యక్షులు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతుల కోసం నిరసన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జిన్నారం ఎంఆర్ఓ కి డిమాండ్లపై మెమొరాండం సమర్పించారు. ఈ మేరకు జిన్నారం సర్వే నంబర్ 1, సర్వే నంబర్ 376 జంగంపేట్ ప్రాంతాల్లో తమ భూములను కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని ఈ నిరసన ర్యాలీలో డిమాండ్ చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు హెచ్ఎండీఏ లేఅవుట్‌లో 600 గజాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా కూడా రైతులకు ఎలాంటి భూసమాయోజనం జరగలేదు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ మాజీ సభ్యులు,బీజేపీ వైస్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి,బిజెపి సీనియర్ లీడర్ నర్సింగ్ రావు, మండల నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలును నెరవేర్చాలి

**బిజెపి పార్టీ జిల్లా ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి**





**చిట్యాల, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై మండల కేంద్రం నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక తహశీల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలతో మాయమాటలు చెప్పి గద్దె నెక్కిందని వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని చిట్యాల మండల కేంద్రం నుండి తరలించిన అంగన్వాడి సెంటర్ ను మళ్లీ చిట్యాల మండల కేంద్రానికి తీసుకురావాలని నాపాక ఆలయానికి అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని వరికోల్ పల్లి కుమ్మరీ పల్లి రైతులకు చెందిన పట్టాలను వెంటనే అందించాలని చిట్యాల మండల కేంద్రంలో మహిళల కోసం సురభి కాంప్లెక్స్ నిర్మించాలని రైతు వేదిక దగ్గర శంకుస్థాపన చేసిన సురభి కాంప్లెక్స్ ను చౌరస్తాలో నిర్మించాలని ఎస్బిఐ బ్యాంకు ను చిట్యాల మండల కేంద్రానికి తీసుకురావాలనీచిట్యాల మండల కేంద్రానికి ఏర్పాటైన కోర్టును వెంటనే నిర్మించాలనీ,చిట్యాల మండల కేంద్రంలో ఐటిఐ కాలేజీ ఏర్పాటు చేయాలనీప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని మంజూరు చేయాలనీప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి వైద్యులను నియమించాలి చిట్యాల మండలాన్ని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి చిట్యాల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలి అని ఆమె అన్నారు చిట్యాల మండల కేంద్రంలో ఇవన్నీ సమస్యలు పెట్టుకొని అభివృద్ధి అభివృద్ధి అంటున్నటువంటి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ గారు ఎక్కడ అభివృద్ధి జరుగుతుందో ఒక్కసారి మీరు చూపిస్తారా అని సవాల్ విసిరారు,కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య,బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్ గారు, లింగంపల్లి ప్రసాద్ రావు గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికిరణ్ ,పెండెల రాజు ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శేషి, దేశెట్టి గోపాల్, సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మైదం శ్రీకాంత్ తీగల జగ్గయ్య చెక్క నరసయ్య సయ్యద్ గాలి ఫ్ మండల మొగిలి గజనాల రవీందర్ శ్రీ పెల్లి అనిల్ గొపగని స్వామి శ్రీహరి సంపత్ నల్ల శ్రీనివాస్ రెడ్డి కత్తుల ఐలయ్య కో సారంగపాణి చింతల రాజేందర్ అనుపమహేష్ వివేక్ తొట్ల మహేష్ చందు మార్తా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**- బిజెపి జిల్లా ఆఫీస్ సెక్రెటరీ పల్లె సందీప్ గౌడ్**



**కొరవి,ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గ్రామాలలో తండాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని,స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వాలన్న పిలుపు మేరకు బిజెపి కొరవి మండల అధ్యక్షులు భూక్య కిషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ విజయ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా ఆఫీస్ సెక్రటరీ పల్లె సందీప్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామ పంచాయతీల్లో తండాలలో ఇటీవల కురిసిన వర్షాలకు ఏర్పడినటువంటి గుంతలను పూడ్చాలని,తండాలకు బీటీ రోడ్లను నిర్మించాలని అంటు వ్యాధులు వ్యాపించకుండా గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు.దోమల నివారణకి ఫాగింగ్ చేయాలని మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆసుపత్రిని 50 బెడ్ల వసతికి పెంచాలని గ్రామాలలో వైద్యులు ఎప్పుడు అందుబాటులో ఉండాలా చూడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొనతం పెంటయ్య,పార్టీ సీనియర్ నాయకులు బుక్క శంకర్ రావు,నామనాగేశ్వరావు కురవి మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శులు జిన్నె కృష్ణ,కొనతం వెంకటేష్,భూత్ అధ్యక్షులు బొమ్మగాని నారాయణ, జిన్నె నరేందర్,దిలీప్, వెంకన్న,వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని అపోలోరియా యూనిట్ -5 ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**కనీస వేతనాలు, చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించకుండా కాంట్రాక్టు క్యాజువల్ కార్మికులను శ్రమదోపిడీ చేస్తున్న యాజమాన్యం. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న చేస్తున్నకార్మికుడికి 12,500/-జీతమా.కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్ష చిన్న చూపుచూపిస్తున్న యాజమాన్యం అని ఆయన దుయ్యబట్టారు.కనీస వేతనాలు చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించాలి.కాంట్రాక్ట్ కార్మికులకు అందరికీ ఉచితంగా క్యాంటీన్ బస్సు సౌకర్యం కల్పించాలి. దసరా పండగ లోపు బోనస్ ఇవ్వాలి. కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలి. కార్మికులందరికీ యూనిఫాం షూ పేస్లిప్ జర్కిన్ ఇవ్వాలి.అర్హులైన కాంట్రాక్ట్ క్యాజువల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి.కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు వెంకటేష్, శ్రీనివాస్ సుధాకర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు పెద్ద ఎత్తున కంపెనీ కార్మికులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# సదాశివపేట మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కల పంపిణీ కార్యక్రమం

- **పాల్గొన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్**
- **చెట్లమొక్కలు నాటండి, వాతావరణాన్ని కాపాడండి**
- **కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సూచనల మేరకు సదాశివపేట మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పాల్గొని చెట్ల యొక్క ప్రాముఖ్యత గురించి, చెట్లు లేనిది మనిషి యొక్క మనుగడ లేదని కొనియాడుతూ సదాశిపేట మున్సిపల్ కార్యాలయం వారు ఇచ్చే మొక్కలను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఇంటింటా మరియు మన చుట్టుముట్టు పరిసరాల్లో మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించే విధంగా పచ్చదనాన్ని పెంపొందించడం మనందరి బాధ్యతని తెలియజేశారు. ఇట్టి తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ గారు కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వుల మేరకు బాధ్యతాయుతంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ప్రజల సంక్షేమం కోసం, ప్రజల అవసరాల నిమిత్తం కోసం మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ గడీలఆశిరెడ్డి గారు, లక్ష్మణ్ గారు, మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ దశరథ్ గారు, గోపాల్ రెడ్డి గారు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల ధర్నాతో దిగివచ్చిన బిబో పరిశ్రమ యాజమాన్యం

- **పరిశ్రమ ముందు కార్మికుల ధర్నాతో చర్చలకు పిలిచినా పరిశ్రమ యాజమాన్యం**
- **కార్మికులకు వేతనాల పెంపుకు హామీ ఇచ్చిన పరిశ్రమ యాజమాన్యం**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా లోని పారిశ్రామిక వాడలోని బిబో పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక బిబో పరిశ్రమ ముందు ధర్నా నిర్వహించడంతో పరిశ్రమ యాజమాన్యం కార్మికులను పిలిచి చర్చలు జలపడం జరిగింది చర్చల్లో కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంపుకు పరిశ్రమ యాజమాన్యం అంగీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం,యాదగిరి, బిబో పరిశ్రమ ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ దిష్టి బొమ్మ దగ్ధం...

**- 42 శాతం రిజర్వేషన్ పై,వోట్ చోరీ పై సమాధానం చెప్పలేక పిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి గుండాలు.**

**- ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిజెపి వ్యవహారం.**

**- పద్దతి మార్చుకోకపోతే ఊరుకోం.**

**- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్...**



**కరీంనగర్,ఆగస్టు25(పీసీడబ్ల్యూ న్యూస్):** 42 శాతం బీసీలకు రిజర్వేషన్ విషయంలో వోట్ చోరీ విషయంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ బిజెపి గూండాలతో పిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం చేపించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. జనహిత పాదయాత్ర సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం గంగాధర కూడలి వద్ద జరిగిన బహిరంగ సభలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంగా 42 శాతం బిసి రిజర్వేషన్ విషయంలో కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వోట్ చోరీ విషయంలో కూడా అదే వైఖరి వ్యక్తం చేస్తున్నారని దేవుళ్లను పూజిస్తాం ప్రజలకిచ్చిన మాట నెరవేర్చుతాం కానీ బిజెపి నాయకులకు ఎన్నికలు వచ్చాయంటేనే దేవుళ్లు గుర్తొస్తారని అన్నారని వాస్తవం మాట్లాడితే తట్టుకోలేక బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి పిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం చేశారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.బిజెపి నాయకుల వైఖరిని ఖండిస్తూ బండి సంజయ్ కుమార్ దిష్టి బొమ్మను దగ్ధం చేశామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్ దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్ వంగల విద్యా సాగర్,నెల్లి నరేష్,షభానా మహమ్మద్,పెద్దిగారి తిరుపతి,ముల్కల కవిత,గంగుల దిలీప్,కుర్ర పోచయ్య,యనమల మంజుల,జ్యోతి రెడ్డి,అస్తపురం తిరుమల,కీర్తి కుమార్,అష్రఫ్,ఫహాద్,జూపాక సుదర్శన్,బుర్ర నాగరాజు,మహమ్మద్ భారీ,మాసుం ఖాన్,బషీర్,విష్ణు వర్ధన్, ఆంజనేయులు,సాయిరాం,యోన తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి.

**సిఐటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ప్రాంతంలో శాండ్విక్ పరిశ్రమలో కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తేదీ. సోమవారం రోజున యాజమాన్యం వేతనాలు పెంచాలని పరిశ్రమ ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ప్రభుత్వాలు కనీస వేతనాల GOలను సవరించకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్య, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగి పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతాలతో అవస్థలు పడుతున్నారని అన్నారు. కావున GOలతో సంబంధం లేకుండా పని చేయించుకుంటున్న యాజమాన్యాలు తక్షణమే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై పారిశ్రామిక ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తున్నామని, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఈనెల 29 వ తేదీన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. అన్ని రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు హాజరై ఈ ధర్నాను జయప్రదం చెయ్యాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ పర్మినెట్ యూనియన్ నుండి పి. పాండురంగ రెడ్డి, ఎమ్. మనోహర్, వీరారావు, సదాశివ రెడ్డి, సత్తిబాబు కాంట్రాక్టు యూనియన్ నుండి విష్ణు, గంగాధర్ మరియు కార్మికులు పాల్గొన్నారు

# సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యండి...

**- ఎండి షాదుల్లా...**



**గంగాధర, ఆగస్టు 25 (పీసీడబ్ల్యూ న్యూస్):**సోమవారం రోజున కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లో టీపీసీసీ ఇంచార్చ్ మీనాక్షి నటరాజన్ ని కలిసి సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కోసం కలిసిన తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర కోశాధికారి, గంగాధర మండల మైనారిటీ అధ్యక్షులు ఎండి షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీతోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలిచిందా...?

**● పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వి దేడ్ దిమాక్ వ్యాఖ్యలు ... ● మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.. ● కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణ చెప్పాలి.. ● కాంగ్రెస్ చేపట్టింది జనహిత పాద యాత్ర కాదు... జన ద్రోహ పాద యాత్ర...**

**● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**


**హుజురాబాద్,ఆగస్టు25(పీసీడబ్ల్యూ న్యూస్):** ఓట్ చోరీతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందా ? బిజెపి ఓట్ చోరీ చేసి తెలంగాణలో 8 ఎంపీ సీట్లు గెలిచిందని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలని, ఆయన దేడ్ దిమాక్ తో మాట్లాడుతున్నారని, మహేష్ కుమార్ గౌడ్ బిజెపిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రోజున హుజురాబాద్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ జిల్లాలో నిన్నటి రోజున చేసింది జన హిత పాద యాత్ర కాదని, అది జన ద్రోహ పాద యాత్ర అని ఘాటుగా విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు కావస్తుందని, ఈ 20 నెలల్లో కరీంనగర్ జిల్లాకు చేసిన అభివృద్ధి గురించి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడకుండా భారతీయ జనతా పార్టీపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై పనికిమాలిన వ్యాఖ్యలు చేశారని ఆయన మండిపడ్డారు. నాడు అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ వాగ్దానం చేసిన 6 గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయో చెప్పకుండా ఆ విషయంలో నోరు మెదపకుండా, ప్రజల దృష్టిని మరల్చడానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పనికిమాలిన రాజకీయాలు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఉద్ధరించింది ఏమీ లేదని, తెలంగాణ ప్రజానీకానికి చేసిన మేలు..? గురించి చెప్పుకునే దమ్ము లేక, కనీసం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేక అనవసర రాజకీయాలతో కాంగ్రెస్ ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ పార్లమెంట్ ప్రజలను మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను అవమానించినట్లేనన్నారు. ఈ విషయంలో మహేశ్ కుమార్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం



చేయాలని తపించే కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్ అని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఘనత బండి సంజయ్ కి దక్కుతుందన్నారు. వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. బండి సంజయ్ కుమార్ పై పార్లమెంట్ ప్రజలు పూర్తి విశ్వాసం ఉంచారని, అందుకే రెండోసారి ఆయనను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారని తెలిపారు.42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నోరెందుకు మెదపడం లేదు? ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి, మీరు కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా? అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా? బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదు? మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఏనాడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? అని ఆయన ప్రశ్నించారు.ముఖ్యంగా తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ గౌడ్ ను దీనికి సమాధానం చెప్పాలని, దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారు? మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళ్లు కదా? తెలంగాణలో 8 ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి? దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా?తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా? దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా? పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా? దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు? ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? వాటిని ఎందుకు తొలగించడం లేదు? అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మహేష్ కుమార్ గౌడ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. మహేష్ కుమార్ గౌడ్ కు రాజకీయ పరిణతి లేదని, అందుకే నిజామాబాద్ ప్రజలు ఆయనను దగ్గరికి కూడా రానీయలేదని, కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించారని తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ జీవితంలో ఎప్పుడైనా గెలిచినరా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయారని,. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయారన్నారు. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన చరిత్ర మహేష్ కుమార్ గౌడ్ కు ఉందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, బిజెపి గురించి మాట్లాడే నైతిక అర్హత ఆయనకు లేదని, అలాగే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అనవసరమైన వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, బింగి కరుణాకర్,పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, యాళ్ళ సంజీవ రెడ్డి, కాశెట్టి కుమార్, గంగిశెట్టి ప్రభాకర్, నరాల రాజశేఖర్ తిప్పబత్తిని రాజు గుర్రం సంతోష్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ ఆగస్టు 25(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి వైద్య శాలలో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమ వారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి వైద్య శాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వస్తున్న ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల గురించిన వివరాలను వైద్యాధికారుల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ఎంత మంది వైద్యులు సిబ్బంది, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ కేసులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, డెలివరీ అయిన తర్వాత ఎన్ని రోజులకు డిశ్చార్జ్ చేస్తారని, సెక్షన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసుల ట్రీట్మెంట్ గురించి కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఎక్స్ రే యూనిట్ ను పరిశీలిం చారు పలు వార్డులను సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి బాలింతలు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలకు వైద్యులు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. హై రిస్క్ కేసులకు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకునే విధంగా, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేలా వైద్యులు సలహాలు సూచనలు చేయాలన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపూర్ వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకోవడంలో ఆలస్యం వద్దు



**● అసదుద్దీన్ ఒవైసీ కృషి ఫలితంగానే విచారణలో పురోగతి ● కరీంనగర్ ముస్లింల అవసరాల కోసం ఈవక్ఫ్ భూమిని వినియోగంలోకి తేవాలి ● ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముస్లిం సమాజానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి ● వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ వినతిపత్రం**

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 25(పిసిడబ్ల్యు న్యూస్):** కొత్తపల్లి హావేలి మండలంలోని ఖాజీపూర్ వక్ఫ్ బోర్డుకు సంబంధించిన, కోట్లాది రూపాయల విలువ చేసే 55ఎకరాల భూమిని, కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకోవడంలో ఆలస్యం చేయవద్దని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం కరీంనగర్ పర్యటనకు వచ్చిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ కి, గులాం అహ్మద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ..2016లో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గతంలో అన్యాక్రాంతం అయిన ఖాజీపూర్ వక్ఫ్ భూమిని విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని, లెటర్ ఇచ్చిన నేపథ్యంలో, విచారణ పూర్తయినప్పటికీ అట్టి భూమి స్వాధీనాన్ని ఆచరణలో అమలు చేయాలని కోరారు. వక్ఫ్ యాక్ట్ 1990 గెజిట్ ప్రకారం ఖాజీపూర్ రెవెన్యూ పరిధిలోని 122, 126, 129, 154, 171 సర్వే నెంబర్లలో 55ఎకరాల 22గుంటల భూమి వక్ఫ్ బోర్డ్ దేనని తేలిందన్నారు. ఈవక్ఫ్ భూమిలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫామ్ హౌస్ ఉందన్నారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వందలాది మంది కరీంనగర్ ముస్లింల సమక్షంలో ఖాజీపూర్ భూమి వక్ఫ్ బోర్డుదని తేలితే, తన ఆధీనంలో ఉన్న భూమితో పాటు అదనంగా మరో 5ఎకరాలు కలిపి ఇస్తానని, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నాడు చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. ఆనాడు గంగుల కమలాకర్ చేసిన వాగ్దానానికి కట్టుబడి, ఎంఐఎం పార్టీ పిలుపుతో, కరీంనగర్ ముస్లిం సమాజం క్లిష్ట పరిస్థితుల్లో రెండుసార్లు ఓట్లేసి గెలిపించారని గుర్తు చేశారు. ఈ 55ఎకరాల వక్ఫ్ భూమిలో కరీంనగర్ ముస్లింల అవసరాల కోసం 30 ఎకరాల్లో ఈద్గా, 10ఎకరాల్లో మినీ హజ్ హౌస్,10ఎకరాల్లో మైనారిటీ స్టడీ సర్కిల్, ఇంటిగ్రేటెడ్ మైనారిటీ కేజీ టు పీజీ స్కూల్ కాలేజ్ కాంప్లెక్స్, మిగతా భూమిలో మినీ స్టేడియం నిర్మాణాలకు గానూ, ఈఖాజీపూర్ వక్ఫ్ బోర్డుభూమి రాబోయే యాభై సంవత్సరాల భవిష్యత్తు ముస్లిం తరాలకు సరిపోతుందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో చింతకుంటలో ఈద్గా కు కేటాయించిన స్థలం వివాదంలో ఉందని, మొన్న బీఆర్ఎస్ హయాంలో కొత్తపల్లిలో ఈద్గా కోసం స్థలం కేటాయించామని చెప్పిన అంశం గాలిలో మేడలా కేవలం కాగితాలకే పరిమితమైందని, కరీంనగర్





ముస్లిం సమాజానికి మాయ మాటలు చెప్పి, మసిపూసి మారేడు కాయ చేయడం తగదన్నారు. ఇవన్నీ ముస్లింల సమస్యలు పరిష్కారం కావాలంటే, కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇప్పుడైనా కరీంనగర్ ముస్లిం సమాజానికి పూర్తిస్థాయిలో మేలు జరగాలంటే ఖాజీపూర్ వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. కరీంనగర్ లో ప్రధాన కూరగాయల మార్కెట్ భూమిని అదాలత్ మజీద్ కు అప్పజెప్పాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ వారు తప్పుడు పత్రాలతో కోర్టులో కేసు వేశారన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో మున్సిపల్ కార్పొరేషన్ కోర్టులో వేసిన కేసును విత్ డ్రా చేసుకోని, అదాలత్ మజీద్ కు భూమిని ఇవ్వాలన్న అంశం 2023అసెంబ్లీ ఎన్నికల సమయంలో బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, మున్సిపల్ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ల మధ్య మాట ముచ్చట జరిగినప్పుడు తాను ఉన్నానని, కానీ అది ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల మార్కెట్ స్థలాన్ని అదాలత్ మస్జిద్ కు తప్పనిసరి గా అప్పగించాలన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల, భూముల పరిరక్షణకు ఎంఐఎం పార్టీ అలుపెరగకుండా పోరాటం చేస్తుందన్నారు.

# మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

**● జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ● కలెక్టరేట్‌లో కలెక్టర్ చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన అధికారులు**







**హన్మకొండ ఆగస్టు 25(పిసిడబ్ల్యు న్యూస్):** వినాయక చవితి సందర్భం గా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు, కాలుష్యానికి గురవుతాయాని, అందుచేత కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మాని వేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం హనుమకొండ కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం పట్ల ప్రజల్ని చైతన్య పరిచే విధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్టించి పూజిద్దాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వినాయక చవితి పండు గ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షించాలని తెలిపారు. అలాగే రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కోరారు. అడిషన ల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వలిగొండలోని స్థానిక సమస్యలపైన ధర్నా

**వలిగొండ ఆగస్టు 25(పిసిడబ్ల్యు న్యూస్):** వలిగొండ మండలం కేంద్రంలో మండలంలోని స్థానిక సమస్యల పైన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి మండలానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి గారు హాజరైనారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడుతూ మండల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అనేక సమస్యలు ప్రస్తావించారు. గ్రామాలలో డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు , ఊరికి దగ్గరగా ఉన్న కాలువల వెంట కలవట్ల నిర్మాణం, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామాల్లో, మరియు ఇతర గ్రామాలను కలుపుతూ ఉన్నటువంటి రోడ్లను పునర్నిర్మించాలి, మారమత్తులు చేపట్టాలి, రైతులకు అందించే ఉచిత విద్యుత్తు ఈ మధ్యకాలంలో తక్కువ సమయం అందిస్తున్నారు, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నాణ్యమైన 24 గంటల వ్యవసాయ విద్యుత్తు అందించాలి లేనియెడల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు. భీమలింగం హై లెవెల్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట, స్థానిక ఎమ్మెల్యే గారు చొరవచూపి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బు నాది గాని కాలువ పనులను వెంటనే పూర్తి పూర్తి చేసి నీటి విడుదల చేయాలి. మండల కేంద్రంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులు, గంజాయి మహమ్మారిని అరికట్టాలి. వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు కల్పించాలి. అదేవిధంగా మండల కేంద్రంలో రెండో వార్డు, మూడో వార్డులో ప్రజలకు నీటి కొరతను తీర్చాలి ఇవే కాకుండా ఇంకా అనేక స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ తరపున డిమాండ్ అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో గారికి మెమోరండం అందించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, బంధారపు లింగస్వామి, జిల్లా నాయకులు ఎలిమినేటి వెంకటేశం ,కందుల తానీషా, రాచకొండ కృష్ణ, మందారపు రాములు , మందుల లక్ష్మి ,మైసొల్ల రామ నర్సు, బచ్చు శ్రీనివాస్, బొడిగె ఆనంద్, రావుల పద్మారెడ్డి, మండల నాయకులు గంగాధరి దయాకర్, మందుల నాగరాజు, లోడే లింగస్వామి, ఎదురుగట్ల వెంకటేశం, మందడి రంజిత్ రెడ్డి, కొత్త రామచంద్రం, పిన్నింటి నరేందర్ రెడ్డి, దయ్యాల వెంకటేశం, ఆవుల శీను,రేగుర్ అమరేందర్, రేగు శ్రీధర్, బుంగమట్ల మహేష్, హరికృష్ణ, పబ్బు రమేష్, చెరుకదానయ్య, కట్ట దానయ్య, కీర్తి వెంకటేశం, ఏరువ కృష్ణ, గుర్రం కుమారస్వామి, మండలోజు రాజేశ్వర చారి, నాగెల్లి సందీప్, లాలయ్య, జంగయ్య, ఎర్రవోలు జంగయ్య, గట్టు రాజు, సైదులు రెడ్డి, సురేష్, కట్ట బిక్షం వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిక్




కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.







# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్,పరిణితీ చోప్రా

ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా – పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

# కెజిఎఫ్ నటుడు దినేశ్ మృతి



సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యష్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూరు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దినేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తుండగానే మరణించారు.

## మురగదాస్ మధరాసి..

# శివకార్తికేయన్ వైల్డ్ డోస్!

కొన్ని సినిమాలు స్టార్ హీరోల కెరీర్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్తాయి. తమిళంలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న శివకార్తికేయన్‌కి మధరాసి అలాంటి అవకాశమేనని అభిమానులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఈసారి ఆయన్ను డైరెక్ట్ చేస్తున్నది గజిని, తుపాకీ, కత్తి లాంటి బ్లాక్‌బస్టర్లను ఇచ్చిన ఏఆర్ మురగదాస్ కావడంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌తోనే సినిమాపై బజ్ పెరిగిపోయింది. మాస్, క్లాస్ మిక్స్‌తో మురగదాస్ ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నారని అప్పుడే క్లారిటీ వచ్చింది. ఇప్పుడు రిలీజ్ చేసిన ట్రైలర్ మాత్రం ఎక్స్‌పెక్టేషన్స్‌ని ఇంకో రేంజ్‌కి తీసుకెళ్లింది. ట్రైలర్ స్టార్ట్ లో హీరో జీవితం ఒక యాక్సిడెంట్ తరువాత పూర్తిగా మారిపోతుంది. ఆ సంఘటనతో అతని బ్రెయిన్ ఒక్క విషయంపైనే ఫిక్స్ అయి దానిని సాధించేందుకు ఏదైనా చేయగలననే మైండ్‌సెట్‌లోకి వెళ్తుంది. ఈ పాయింట్ చుట్టూ కథ తిరుగుతూ, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పటిష్టంగా కొనసాగనుందని ట్రైలర్ సూచించింది. అలాగే గన్ మాఫియాను ఎదుర్కొనే సైనికుడిగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమెతో శివకార్తికేయన్ కెమిస్ట్రీ బాగుంది. రొమాంటిక్ ట్రాక్ కూడా ఆకట్టుకునేలా మెలోడీ సాంగ్స్‌తో కలిపి చూపించారు. అనిరుధ్ సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్





ట్రైలర్‌కి బూస్ట్ ఇచ్చింది. యాక్షన్ బ్లాస్టింగ్ విజువల్స్‌తో పాటు శివకార్తికేయన్ ఎనర్జీ స్క్రీన్‌పై హైలైట్‌గా నిలిచింది. ట్రైలర్‌లో మురగదాస్ స్టైల్ డైరెక్షన్ స్పష్టంగా కనిపించింది. స్లీక్ ఫ్రేమ్స్, ఫాస్ట్ పేస్ నేరేషన్, యాక్షన్ హై వోల్టేజ్ పిక్చరైజేషన్‌తో ఆయన మళ్లీ తన ముద్ర వేసేలా ఉన్నాడు. ఇదే ఆయన కెరీర్‌లో పెద్ద కంబ్యాక్ మూవీ అవుతుందని ఇప్పటికే టాక్ వినిపిస్తోంది. భారీ బడ్జెట్‌తో శ్రీలక్ష్మి మూవీస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. మాస్, క్లాస్ ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యేలా ట్రైలర్ డిజైన్ చేయబడింది. మొత్తానికి మధరాసి ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఈ సినిమా డెఫినిట్ బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకాన్ని పెంచింది.

# పరదాలో తప్పులు వెదకడం సరికాదు

## నటి అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట్ సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# ఎన్టీఆర్ కోసం పెద్ద స్కెచ్ వేసిన ప్రశాంత్ నీల్..!



వార్ 2 తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న సినిమా ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో జరుగుతుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. డ్రాగన్ టైటిల్ తో రాబోతున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ అసలు సిసలు మాస్ ఏంటో చూపించబోతున్నాడట ప్రశాంత్ నీల్. ఐతే ఈ సినిమా కోసం ప్రశాంత్ నీల్ భారీ స్కెచ్ వేశాడని తెలుస్తుంది. డ్రాగన్ బైలింగ్వల్ మూవీ.. వార్ 2 తో ఎన్టీఆర్ హిందీ ఆడియన్స్ ని అలరించాడు. సో అక్కడ కూడా తన మార్కెట్ పెరిగినట్టే. అందుకే డ్రాగన్ ని డైరెక్ట్ హిందీ సినిమాలా తీసే ప్లాన్ లో ఉన్నారట. డ్రాగన్ లో ఒక ఇంపార్టెంట్ రోల్ ఉందట. ఆ రోల్ కి హిందీలో ఒక స్టార్ ని సెలెక్ట్ చేస్తున్నారట. ఐతే హిందీలో ఆ స్టార్ చేసే రోల్ ని సౌత్ వరకు మరో తమిళ స్టార్ ని తీసుకుంటున్నారట. అంటే బైలింగ్వల్ మూవీ లాగా ఒకే కథ ఒకే స్క్రీన్ ప్లే.. కానీ హిందీలో ఒకరు చేసే రోల్ ని సౌత్ లో మరో స్టార్ చేస్తారట. ఈ అటెంప్ట్ క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. ఇంతకీ ఎన్టీఆర్ తో స్క్రీన్ షేర్ చేసుకునె ఆ స్టార్ ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఒకే సినిమాలో డబుల్ ధమాకా అన్నట్టుగా ఎన్టీఆర్ కోసం హిందీలో ఒకరు, తమిళ్ స్టార్ ఒకరు పనిచేయబోతున్నారు. ఈ స్కెచ్ చూస్తుంటేనే ప్రశాంత్ నీల్ ఈ మూవీని ఎలా ప్లాన్ చేస్తున్నారో అర్ధమవుతుంది. ఈ మూవీలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ నటిస్తుంది. సౌత్ లో ఆమె ఫాలోయింగ్ రోజు రోజుకి పెరుగుతుంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో.. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమా అనగానే అంచనాలు భారీగా ఉన్నాయి. ఐతే ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ ఎన్ని అంచనాలతో వచ్చినా దానికి మించి సినిమా ఉంటుందని అంటున్నారు. ప్రశాంత్ నీల్ కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎక్స్ పెక్టేషన్స్ దృష్టిలో పెట్టుకునే ఈ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది. దేవర 1, వార్ 2 ఈ రెండు సినిమాలతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసంతృప్తిగానే ఉన్నారు. అందుకే డ్రాగన్ మీదే వాళ్ల ఆశలు ఉన్నాయి. ప్రశాంత్ నీల్ సినిమాలో హీరోలు ఒక రేంజ్ లో మాసిజం చూపిస్తారు. మరి మాస్ కి కేరాఫ్ అడ్రస్ అయిన ఎన్టీఆర్ ని ఎలా చూపిస్తాడు అన్నది సూపర్ ఎగ్జైటింగ్ గా ఉంది.

